# నవభూమి

తెలంగాణ అనుబంధం

02 నవంబర్,2024 శనివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in




## ప్రణాళిక బద్ధంగా ఇంటింటి

# సర్వే చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- సంగారెడ్డిలోనిశివాజీ నగర్, ఇరిగిపల్లిలో ఇంటింటి సర్వే పరిశీలించిన కలెక్టర్







**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ప్రణాళిక బద్ధంగా ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని శివాజీ నగర్, సంగారెడ్డి మండల పరిధిలోని ఇరిగిపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొన్ని ఇండ్లను సందర్శించి వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు . సమగ్ర సర్వే లో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య ,ఉద్యోగ, రాజకీయ అంశాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు బ్లాక్ ల వారీగా ఇండ్ల వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోనని మున్సిపల్ కమిషనర్ను కలెక్టర్ ఆదేశించారు. సర్వే కోసం అవసరమైన ఇంటి జాబితా, ఫారాలు, స్టిక్కర్లు కలెక్టరేట్ ద్వారా తీసుకోవాలన్నారు. ఇంటి జాబితా ప్రక్రియను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ప్రారంభించేలా చూడాలని తహసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మా లో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు. ఇంటి జాబితా ఫారం లో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఇరిగిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉండటం చూసి ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు నమోదు పెంచడానికి ఉపాధ్యాయులు సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మండల ప్రత్యేకధికారి ఖాసీం బేగ్, తాహసిల్దార్ దేవదాస్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సు బీభత్సం

- ద్విచక్ర వాహనదారుడిని 200 మీటర్లు ఈడ్చుకెళ్లిన వైనం
- రాంకీ డంపింగ్ యార్డులో సర్కిల్ ఇన్‌ఛార్జి హరికృష్ణ మృతి
- డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని తోటి ఉద్యోగుల ఆందోళన
- బాధితుడి కుటుంబాల వారికి నచ్చజెప్పి పంపించేసిన పోలీసులు



**జీడిమెట్ల-నవభూమి:** రహదారిపై ప్రైవేట్ బస్సు బీభత్సం సృష్టించింది. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. బస్సు కింద పడిన వ్యక్తిని 200 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ఘటన జీడిమెట్ల ఠాణా పరిధి షాపూర్‌నగర్‌లో జరిగింది. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ వివరాల ప్రకారం.. యాప్రాల్‌లో నివాసముండే నాగురి హరికృష్ణ(44) గతంలో ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ పొందాడు. నాలుగేళ్ల నుంచి జగద్గిరిగుట్టలోని రాంకీ డంపింగ్ యార్డులో సర్కిల్ ఇన్‌ఛార్జిగా చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బుధవారం ఉదయం 6 గంటలకు ద్విచక్ర వాహనంపై షాపూర్‌నగర్ నుంచి సూరారం వైపు వెళు ్తన్నాడు.

అదే మార్గంలో ఆర్కే ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హరికృష్ణను ఢీకొట్టింది. అతడు బస్సు కింద పడిపోయాడు. బస్సు డ్రైవర్ నిద్ర మత్తులో అతడిని గమనించకుండా సుమారు 200 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లాడు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు కేకలు వేయడంతో బస్సును నిలిపాడు. అప్పటికే హరికృష్ణ మృతిచెందినట్లు స్థానికులు గుర్తించారు. రాంకీ సంస్థ సిబ్బంది ఘటన స్థలానికి వచ్చి రోడ్డుపై బైఠాయించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే మృతిచెందినట్లు నినాదాలు చేశారు. వారికి కార్మిక సంఘం నేత మదన్‌గౌడ్ అండగా నిలిచారు.

గంటసేపు ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, ఎస్సై ఆంజనేయులు వారికి నచ్చజెప్పి పంపించారు. మృతుడి భార్య లక్ష్మీమునీశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి

# 12,000 తక్షణమే ఇవ్వాలి

- ఎన్ బాల మల్లేష్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 అందిస్తామని ప్రభుత్వమిచ్చిన హామీని తక్షమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల అంబేద్కర్ భవనంలో జే. అంజయ్య అధ్యక్షతన జరిగిన ప్రజా సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినార్ కు ఎన్. బాల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగు వర్గాల చెందిన వ్యవసాయ కూలీల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12000 అందిస్తామని హామీ ఇచ్చారు హామిని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు భారతదేశంలో జాతీయ ఉపాధి పథకం ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ఎత్తివేయడానికి కుట్రలు పన్నుతుందని విమర్శించారు ఉపాధి పని చేస్తున్న కేంద్రాలలో వ్యవసాయ కూలీలకు రెండుసార్లు మాస్టర్ వేసుకొని ఫోటోలు తీయడం సరైన పద్ధతి కాదు అని మండిపడ్డారు ఎండనక వాననక పనులు చేస్తున్న కూలీలకు కూలి డబ్బులు సరిగ్గా రాకపోవడంతో వారు మనోధైర్యం కోల్పోతున్నారని పేర్కొన్నారు పేదల ఆర్థిక పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆదాని అంబానీ ఆస్తులు రోజు వేల కోట్లకు పెరుగుతున్నాయని దానికి కారణం మోదీ ప్రభుత్వ పాలసీ అని ఆందోళన వ్యక్తం చేశారు అంతేకాకుండా ఆర్థిక అసమానతలు పేదల్లో పెరిగిపోతయి అని పేర్కొన్నారు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ డిసెంబర్ 7 8 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్లో నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతారని దాని జయప్రదం చేయాలనిఆయన తెలియజేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి భూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ బీమ్ భరత్ ప్రసంగించారు

వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే రామస్వామి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రబులింగం రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి సిపిఐ నియోజకవర్గంలో మండల కార్యదర్శులు సత్తిరెడ్డి జంగయ్య సుధీర్ మహిళా నాయకురాలు మంజుల స్వరూప నాయకులు మధు రఘురాం పాల్గొన్నారు.

# పడిపోయిన వాయు నాణ్యత

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** దీపావళి నేపథ్యంలో నగరంలో వాయునాణ్యత గంట గంటకీ పడిపోయింది. అర్ధరాత్రి 2గంటల వరకు టపాసులు కాల్చడంతో నగరమంతా పొగ కమ్మేసి వాయు నాణ్యతా సూచీ (ఎక్యూఐ) 171కి చేరింది.

నగరంలో సాయంత్రం 6 గంటల వరకు వాయు నాణ్యత 43గా నమోదు కాగా.. అర్ధరాత్రి 2 గంటలకు 171కి చేరింది. అనేక ప్రాంతాల్లో వాయునాణ్యత 100కి పైగా నమోదవ్వడం గమనార్హం. రాత్రి 7 గంటలకు 80, 8 గంటలకు 93, 9గంటలకు 113, 10 గంటలకు 132, 11 గంటలకు 133, 12గంటలకు 133, అర్ధరాత్రి 1 గంటకు 139, అర్ధరాత్రి 2 గంటలకు 171గా నమోదై.. క్రమంగా తగ్గుతూ శుక్రవారం సాయంత్రం 6గంటలకు 43గా నమోదైంది.

కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) ప్రారంభించిన 'సమీర్ యాప్'లో నమోదైన వివరాల ప్రకారం...హెచ్‌సీయూ మినహా అనేక ప్రాంతాల్లో వాయునాణ్యత సూచీ 100కి పైగా నమోదైంది. ముఖ్యంగా రాత్రి 11గంటల నుంచి అర్ధరాత్రి 1గంటల ప్ర్యాతంలో వాయనాణ్యత పడిపోయి పార్టిక్యులేట్ మ్యాటర్ పరిమాణం అమాంతం పెరిగింది.

ఈసీఐఎల్ కాప్రాలో ఏక్యూఐ 165గా నమోదు కాగా.. రాత్రి 11 నుంచి అర్ధరాత్రి 1గంట వరకు పీఎం 2.5 స్థాయి భారీగా నమోదైంది. నిర్దేశిత పరిమితుల ప్రకారం పీఎం 2.5 పరిమాణం ఘనపు మీటరు గాలిలో 40 మైక్రోగ్రాములకు మించకూడదు. కానీ కాప్రాలో అర్ధరాత్రి వేళ 88 నుంచి 327 మధ్య నమోదైంది. పీఎం 10 పరిమాణం ఘనపు మీటరు గాలిలో 60 మైక్రోగ్రాములకు మించకూడదు. కానీ రాత్రి 11గంటల నుంచి అర్ధరాత్రి 1గంటల వరకు 144కి మించి నమోదైందికోకాపేట్‌లో వాయునాణ్యత సూచీ 143గా నమోదు కాగా పీఎం 2.5 పరిమాణం 100 నుంచి 182 మధ్య, పీఎం 10 స్థాయి 276 మైక్రోగ్రాములు వరకు నమోదైంది.

# దీపావళి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

## కమ్మరి శేఖర్ చారి ఆకాంక్ష



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** దీపావళి పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శేఖర్ చారి ఆశాభావం వ్యక్తం చేశారు. దీపావళి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని కేదిరెడ్డిపల్లి గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ రోజున దీపాలను వెలిగించే ఈ సంప్రదాయం నేటికీ కూడా కుల, మత భేదం లేకుండా చిన్న పెద్ద వయో భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా సంతోషంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. మరొకసారి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# చారిత్రక దేవాలయం గంగాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం

## రంగారెడ్డి జిల్లా బిసి యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందంటూ వెల్లడి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఎంతో చారిత్రాత్మకమైన జడ్చర్ల లోని గంగాపురం పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఈ ప్రాంతంలో ఉండడం ఎంతో అదృష్టమని రంగారెడ్డి జిల్లా బిసి యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ అభివర్ణించారు. శుక్రవారం ఈ మేరకు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ 20 వార్డు అధ్యక్షులు తోటపల్లి లక్ష్మణ్ ముదిరాజ్, యువ నాయకుడు నీరటి వాసు ముదిరాజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌ను మునిసిపాలిటీగా మారబోతుండడం హర్షించదగ్గ విషయం

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భద్రు నాయక్



**షాద్‌నగర్–నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భద్రు నాయక్ ప్రశంసించారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డిని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని పలు వినతులను సీఎం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి బాలానగర్ ను మున్సిపాలిటీగా మార్చేందుకు ఎమ్మెల్యే పూనుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించడం సంతోషకరమన్నారు. పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్ని తాండాలకు, గ్రామాలకు, మండలాలకు రోడ్లను మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. అతి తక్కువ కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్

# ఘనంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు

- కొర్విపల్లిలో మహా యజ్ఞం
- మెదక్ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- ఏరియా ఆస్పత్రిలో వేడుకలు
- ఎంసిహెచ్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం





**మెదక్ ప్రతినిధి నవభూమి:** యువ నాయకుడు ప్రజల పెన్నిధి మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ జన్మదినోత్సవాని పురస్కరించుకోని శుక్రవారం మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని కొర్విపల్లిలో కుటుంబ సమేతంగా మహా యజ్ఞం నిర్వహించారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలునిర్వహించార. అలాగే కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మెదక్ మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి తో పాటు అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రావ్, బొజ్జ పవన్, ఏరియా సూపరిండెంట్ శివదయల్ తో పాటు కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, అవారి శేఖర్, సమి, నిఖిల్, గోదల సాయి, మెంగని విజయలక్ష్మి, జ్యోతి కృష్ణ, హరిత, బట్టి సులోచన, స్వరూప, సుభాష్ చంద్ర బోస్, మన్సూర్ అలీ, ఉమర్, వేణు, మాయ శ్రీను, నరేష్, బాని, గాడి రమేష్, మంగ రమేష్, లింగోజి, ప్రవీణ్, భూపతి రాజు, సత్యం, గూడూరి అరవింద్ గౌడ్, గూడూరి శంకర్ గౌడ్, ప్రభాకర్, భూపతి, మహిపాల్, బోయిని కిషన్, దేవుల, లక్కరు శ్రీనివాస్, నాగరాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడును కలుసుకున్న

# షాద్‌నగర్ న్యాయవాది ఎం. బసప్ప

- బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావుకు శుభాకాంక్షలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల మండలిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిందనీ టీవీ5 ఛానల్ అధినేత చైర్మన్ బీఆర్ నాయుడిని నియమించడం హర్షనీయమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది మోముల బసప్ప కొనియాడారు. శుక్రవారం హైదరాబాద్ లో చైర్మన్ బి.ఆర్ నాయుడుని ప్రత్యేకంగా కలుసుకొన్న షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది బసప్ప, ప్రముఖ రియాల్టర్ బొల్లినేని శ్రీధర్ వారిని ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అదేవిధంగా బోర్డు సభ్యుడుగా ఎంపికైన నాట్కో గ్రూప్ వైస్ చైర్మన్ నన్నపనిని సదాశివరావు సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల కూడా హర్షం వారు ప్రకటించారు. ఈ సందర్భంగా న్యాయవాది మోముల బసప్ప మాట్లాడుతూ.. సామాన్య రైతు కుటుంబం నుంచి.. టిటిడి చైర్మన్ గా సామాన్య రైతు కుటుంబానికి చెందిన బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బి.ఆర్ నాయుడు) బోర్డు వైర్మన్ స్థాయి వరకు అంచెలంచెలుగా ఎదిగారు. తిరుపతి జిల్లా పెనుమూరు మండలం కలవకుంట పంచాయతీ. దిగువ పూనేపల్లె ఆయన స్వగ్రామం తల్లిదండ్రులు మునిస్వామినాయుడు, లక్ష్మి, 1969–70 ప్రాంతంలో హైదరాబాద్ వెళ్లారు బీహెచ్ఈఎల్ లో ఉద్యోగిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, ఉద్యోగ సంఘం నాయకుడిగా పనిచేశారు. 2007లో టీవీ5 టెలివిజన్ సంస్థను స్థాపించారు. ఎన్టీఆర్ ను మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు 1984లో చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో పాల్గొన్నారని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి ఆయనకు రావడం ఎంతో గొప్ప విషయమని వారు కొనియాడారు. నన్నపనేని సదాశివరావు నాట్కో ద్వారా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని ఈ సందర్భంగా బసప్ప గుర్తు చేశారు. క్యాన్సర్ యూనిట్ ఏర్పాటుచేసి ఎంతోమంది పేదలకు వైద్య సాయం చేసిన నన్నపనేని సదాశివరావుకు ఆధ్యాత్మిక సేవలో బోర్డు సభ్యుడుగా నియమించడం హర్షనీయమని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా షాద్ నగర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు విస్తరింప చేయాలని ఈ సందర్భంగా టిటిడి బోర్డు చైర్మన్ మరియు సభ్యులను మోముల బసప్ప కోరారు.

# ఏఐటియుసి 105వ ఆవిర్భావ వేడుకలు

**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 1 :** నియోజకవర్గ కేంద్రంలోని కార్మిక సంఘాల అడ్డాల వద్ద ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ రింగ్ సెంటర్ వద్ద జెండాను ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ ఆర్గనైజన్ సెక్రెటరీ సూర్య ప్రకాష్ ఆవిష్కరించగా 105వ ఆవిర్భావ దినోత్సవ కేకును జే వి ఆర్ ఓ సి ఫిట్ సెక్రటరీ నరసింహారావు కట్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలనలోనే కార్మికుల కష్టాలను గుర్తించి 1920 అక్టోబర్ 31న కార్మికుల కోసం పుట్టినటువంటి మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. ఈ దేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆనాటి నుంచి నేటి వరకు కార్మికుల పొందుతున్న సంక్షేమం ఏఐటియుసి సాధించిన ఘనత అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్టమొదటి పిలుపునిచ్చిన కార్మిక సంఘం ఏఐటియుసి మాత్రమేనని అన్నారు. ఈ దేశంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై పని గంటల ఒత్తిడి పెరిగిందన్నారు. గతంలో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోర్డ్ గా విభజిస్తూ కార్పొరేట్ శక్తులకు, వ్యక్తులకు అనుకూలంగా మార్చుతున్నారన్నారు. భవిష్యత్తులో కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలకు ఏఐటియుసి నాయకత్వం వహిస్తుందన్నారు. అనునిత్యం కార్మికుల ప్రయోజనాల కోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉంటదన్నారు. కార్మికులు ఏఐటీయూసీ నీ బలోపేతం చేసి రానున్న సవాలను అధికమించాలన్నారు.

నవభూమి

www.epaper.navabhoomi.in

## పుష్పాలంకరణ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మున్సిపల్ పరిది 23 వ వార్డు కౌన్సిలర్ కల్పణ ఉమాశంకర్ గౌడ్ కూతురి పుష్పాలంకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్య, హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరంగా చేయుతనందించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

### ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి సహకారంతో బాధితుడికి న్యాయం



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** కొందుర్గు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బుయ్యని పద్మ అనారోగ్యంతో కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ సహాయం కోరుతూ ఎన్ పి ఆర్ డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 16,500 చెక్కును అందజేశారు. ఈ చెక్కును వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి శుక్రవారం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పద్మమ్మ కు చెక్కును అందించారు. ప్రభుత్వ సహాయం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

**(రామకృష్ణాపూర్ నవంబర్ 01 నవభూమి)** గత నెలలో అనారోగ్య కారణంతో పట్టణ విలేకరి పూర్ణానంద్ కుమార్ సింగ్ మృతి చెందాడు. కుమార్ సింగ్ పిల్లల చదువుల కోసం సిగరేణి ఉన్నత పాఠశాల తనతో పాటు చదువుకున్న తోటి మిత్రులు 1991-92 బ్యాచ్ శుక్రవారం వారి కుటుంబానికి అందరు కలిసి 1,40,000 వేలు ఆర్థిక సాయం గురుదాస్ చేతులమీదుగా అందజేశారు.



# దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హయాంలో

# పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి

- ఇందిరాగాంధీ 40 వర్ధంతి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదవర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి నివాసంలో స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఆధ్వర్యంలో గురువారం ఇందిరాగాంధీ 40 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి, తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాట్లాడుతూ, పేద ప్రజల కోసం భారతరత్న ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికను రూపొందించి, హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని కొనియాడారు. రాజుల కాలంలో రాజ్యాభరణాలను రద్దుచేసి, సీలింగ్ భూములను పేదలకు అందే విధంగా చేసిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ఆ రోజుల్లో ఇందిరాగాంధీ పెట్టినవేనన్నారు. భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం కోసం అహర్నిశలు శ్రమించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరాగాంధీ ఆశయ సాధనకు సోనియాగాంధీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రమించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పిలుపునిచ్చారు.

# ఏరియా ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి





**రామకృష్ణాపూర్ నవంబర్ 01 నవభూమి:** పట్టణ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పలు సమస్యలు పరిష్కరించాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియా సీఐటీయూ నాయకులు ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో పర్మనెంట్ పిల్లల డాక్టర్, తో పాటు ఇతర స్పెషలిస్ట్ డాక్టర్లను గర్భిణీ మహిళల స్కానింగ్ కొరకు స్కానింగ్ మిషన్, టెక్నీషియన్ రక్త పరీక్షల రిపోర్టులు తొందరగా ఇచ్చేందుకు ల్యాబ్ టెక్నీషియన్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి, డిస్పెనరీలలో పనిచేస్తున్న వార్డ్ బాయ్ లకు ఇప్పటివరకు యూనిఫామ్ క్లాత్ ఇవ్వలేదని వెంటనే వారికి యూనిఫామ్ క్లాత్ ఇవ్వాలని, పర్మనెంట్ ఫార్మసిస్టును నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే కెకె1డిస్పెనరీలో సరిపడా డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని గత కొన్ని నెలలుగా డిస్పెన్సరిలో వాటర్ రిఫ్రిజిరేటర్ పనిచేయడం లేదని వెంటనే పునరుద్ధరణ చేయించి అందుబాటులోకి తేవాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, యూనియన్ నాయకులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# చీకటి వెలుగుల రంగేళి జీవితమే ఒక దీపావళి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంట్లో దీపావళి సందడి
- ఎమ్మెల్యేగా తొలి దీపావళి వేడుకలు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** చీకటి వెలుగుల రంగేళి జీవితమే ఒక దీపావళి అంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో దీపావళి సందడి నెలకొంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాసంలో తన కుటుంబంలోని చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ఎమ్మెల్యేగా మొదటిసారి గెలుపొందాక ఎమ్మెల్యే శంకర్ ఇంట్లో తొలిసారి ఇచ్చిన దీపావళి ఇది కావడంతో కుటుంబ సభ్యులతో ఆయన ఘనంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడుపై మంచి విజయం సాధించిన రోజు దీపావళి అని, రాష్ట్రంలో కూడా చెడుపోయి మంచి జరిగిందని భవిష్యత్తు కూడా మంచిగానే జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు అన్ని వర్గాలకు దీపావళి శుభాకాంక్షలు ఎమ్మెల్యే శంకర్ తెలియజేశారు.

## పట్టణ బిఆర్ఎస్ యువ నాయకుల పరామర్శ



**(రామకృష్ణాపూర్ అక్టోబర్ 01 నవభూమి)** చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్,వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పట్టణ బిఆర్ఎస్ యువ నాయకులు పరామర్శించారు. ఇటీవల రాజా రమేష్ తండ్రి గొడిసెల రాయలింగు అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా కరీంనగర్ లోని వారి స్వగృహంలో కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎల్లబెల్లి మూర్తి ,గాజుల చంద్ర కిరణ్ ,దేవి సాయి కృష్ణ ,గోన రాజేందర్, కురుమ దినేష్,మనీ ఉన్నారు.

## రాజు మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించిన సుధాకర్ రెడ్డి





**కురవి నవంబర్ 1 నవభూమి:** అనారోగ్యంతో కురివి గ్రామానికి చెందిన కానుగంటి రాజు మృతిచెందగా ఆయన భౌతిక కాయానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నందు సుధాకర్ రెడ్డి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. రాజు మృతి పట్ల తీవ్ర దిబ్బంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, బెడద వీరన్న. బండారి రమేష్, తదితరులు

## ఎంపీ డీకే అరుణను కలిసిన షాద్ నగర్ బిజెపి యువ నాయకులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పాలమూరు పార్లమెంట్ సభ్యులు అరుణను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ యువ నాయకులు వంశీకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం ఋషి కేష్ బిజెపి నాయకులు బర్మలి జంగయ్య నరసింహ భరత సింహారెడ్డి తదితరులు.

## దీపావళి గంగమ్మ పాముకాటు జాతర సందర్భంగా

# ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలు ప్రారంభం





**వీపనగండ్ల నవంబర్ 2 నవభూమి** యువత క్రీడల్లో రాణిస్తూ, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎస్ఐ కె. రాణి అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ పాముకాటు జాతర సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు మాందాపురం మల్లయ్య, ముంత శివ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై కే రాణి, బిఆర్ఎస్ నాయకులు మాదాపురం మల్లయ్య, వివిధ పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై కే.రాణి మాట్లాడుతూ,,, యువత క్రీడా పోటీల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, క్రీడాపోటీలతో స్నేహభావం మరింత పెరుగుతుందని అన్నారు. అలాగే ముందు ముందు యువతకు సహకరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు మాదాపురం మల్లయ్య యాదవ్ మరింత సహకరిస్తూ యువతను ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య. రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు ఏత్తం కృష్ణయ్య, తెలంగాణ దండోరా రాష్ట్ర అధ్యక్షులు మీసాల రాము మాదిగ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, గ్రామ రైతు కమిటీ అధ్యక్షులు వెంకటరెడ్డి, డీలర్ బస్వగౌడ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి, జక్కుల ఆశన్న, ఎత్తం బాలస్వామి,రవీందర్ రెడ్డి, ముంత రాజు, కావలి మహేష్ , సంగెం వెంకటయ్య, ఉన్నారు

# షాద్‌నగర్‌లో 3న ఉచిత వైద్య శిబిరం

### ■ ఎమ్మెల్యే శంకర్ ను ఆహ్వానించిన నిర్వాహకులు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణంలోని శివ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈనెల మూడవ తేదీన ఉదయం 10 నుండి సాయంత్రం 3 గంటలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ కు చెందిన అబాబీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాద్ నగర్, ఫరూక్ నగర్, షాద్ నగర్ కు చెందిన యువకులు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సంధర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట చెంది తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు. ఇందులో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ, ఉచిత టెస్టులు, మధుమేహ పరీక్షలు, ఉచిత దంత పరీక్షలు, మహిళల ఆరోగ్య సమస్యలకు చికిత్స వంటివి చేపట్టనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఇక కంటి పరీక్షలకు సంబంధించి స్వరూప్ కంటి పరీక్షల కేంద్రం ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ఎంపీ మల్లురవిని కలిసిన షాద్‌నగర్ కాంగ్రెస్ నేతలు

### ■ దీపావళి శుభాకాంక్షలు స్వీట్లు అందజేసిన నాయకులు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవిని హైదరాబాద్లో ఆయన నివాసంలో షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు నాయక్, అగ్గనూర్ బస్వ%శీ%, మహ్మద్ ఇబ్రహీం తదితరు. ఈ సందర్భంగా శాలువాతో ఎంపీ మల్లురవిని సన్మానించి స్వీట్లు అందజేశారు. రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు సహకారం అందిస్తూ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ మల్లురవి రాజకీయంగా మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్లు బాబర్ తెలిపారు

# అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం

**టేకులపల్లి నవంబర్ 1 నవభూమి ప్రతినిధి :** భూమి, భుక్తి, విముక్తి కోసం తమ నూరేళ్ల జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసిన అమరవీరుల ఆశయ సాధనకై పోరాడాలని, అదే వారికి అర్పించే నిజమైన నివాళి అని (సిపిఐ)ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు, భూక్య హర్జ, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుకరవారం టేకులపల్లి లో కాచినపల్లి అమరవీరుల స్మారక వర్ధంతిని నిర్వహించారు .మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షురాలు చింతా లక్ష్మి, మేజర్ బేతంపూడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నోముల పరశు రాములును ప్రజాప్రతినిధులని చూడకుండా పోలీసులు పట్టుకొని కాల్చి చంపారని అన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నంబూరి సీతారామారావు, సహచరిని ప్రగశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సుశేనను కాల్చి చంపి, ఎన్కౌంటర్ అంటూ కట్టు కథలు అల్లి, ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందిందన్నారు. కోటన్న, ఎల్లన్న ఇంకా ఎంతో మంది అమరవీరులు నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం జీవితాంతం పోరాడిన వీరులన్నారు. పోడు భూముల పరిరక్షణ కోసం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజల ఆధారాభిమానాలను పొందిన నాయకులని కొనియాడారు. సిద్ధాంతా రాద్ధాంతాలతో పోరాట వారసత్వాన్ని విడమర్చటం ద్వారా వారి త్యాగాలను పాతర వేసిన వారమవుతామని అన్నారు. అమరుల సాక్షిగా వారి బాటలో పయనించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు .

# కందికొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటును పూర్తి చేయాలి**

**పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలి.**

**మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**





**కురవి నవంబర్ 1 నవభమి:** కందికొండ జాతర ఏర్పాట్లను మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో శుక్రవారం పరిశీలించారు. కందికొండ లక్ష్మీనరసింహస్వామి, (వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కురవి మండలం కందికొండ గ్రామంలో జరుగు జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సౌకర్యవంతంగా జాతర నిర్వహించేందుకు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని సూచించారు, ఆయన వెంట కురవి తహసిల్దార్ సునీల్ రెడ్డి, అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

## ఆర్డీవో సరితను కలుసుకున్న టీఎన్జీవో నేతలు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ ఆర్డీవో ఎన్ఆర్ సరితని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ తాలూకా టీఎన్జీవో నేతలు జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ సింగ్, తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తాలూకా ప్రచార కార్యదర్శి శ్రీహరి, షాద్ నగర్ ఎలక్షన్ రెడ్డి బాలవర్ధన్, ఆర్డిఓ ఆఫీస్ సూపరింటెండెంట్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందే మోహన్ తల్లి ప్రమీలను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఈరోజు షాద్ నగర్ పట్టణంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీసి, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.



# జిమ్నాస్టిక్స్‌లో బంగారు పతకాల

# పంట పండిస్తున్న ఆరేళ్ల బుడుతడు గురుశరన్

- **అత్యంత చిన్న వయసు పిల్లల్ని కూడా చక్కని తర్ఫీదుతో స్వర్ణ విజేతలుగా నిలబెడుతున్న డా. కె విజయ్ పాల్ రెడ్డి**



డా. కె విజయ్ పాల్ రెడ్డి



వి.జె జిమ్నాస్టిక్స్ కోచ్,

**హైదరాబాద్ 01, నవంబర్ (నవభూమి):** ఇటీవల నగరంలోని మియాపూర్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్ మీట్ లో అండర్ - 7 బాలుర కేటగిరిలో కాప్రా సీఎఎల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి (6 సంవత్సరాల) గురు శరన్ ఆర్, పాల్గొని స్వర్ణ విజేతగా నిలిచారు. గురు శరన్ మియాపూర్ లోని రాష్ట్రస్థాయి మీట్ లో పాల్గొన్న ఫ్లోర్ అండ్ టేబుల్ వాల్ట్ విభాగాలలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. గత మూడేళ్లుగా వివిధ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న గురు శరన్ ఇప్పటికే ఫ్లోర్ విభాగంలో 8 గోల్డ్ మెడల్స్, టేబుల్ వాల్ట్ విభాగంలో నాలుగు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుని మొత్తం 12 గోల్డ్ మెడల్స్ తో బంగారు విజేతగా మెరుపులు మెరిపించాడు. తల్లి వినీత ఆర్, తండ్రి రాజ శేఖర్ ఎస్ ఈ సందర్భంగా తమ కుమారుడు అతి చిన్న వయసులోనే బంగారు పతకాల పంట పండించడానికి కారణం అబ్బాయిని తన సొంత బిడ్డలా చూస్తూ చక్కని తర్ఫీదును అందజేసిన జిమ్నాస్టిక్స్ నేషనల్ కోచ్, వి.జే జిమ్నాస్టిక్స్, డా. కె విజయ్ పాల్ రెడ్డి దే అని కోచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్ర వ్యాపారస్తులపై ఉక్కుపాదం

- **వ్యాపారాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు..!!**
- **వ్యాపారం చేయాలంటే లైసెన్సులు తప్పనిసరి**
- **బయ్యారంలో లైసెన్స్ దారులు కేవలం ముగ్గురే వ్యాపారం చేసేది ముప్పై మంది**
- **స్టేట్ వైడ్ లైసెన్స్ దారులు వ్యాపారంలా చేయాలంటే స్థానిక మార్కెట్ యార్డ్ కమిటీ అనుమతులు తీసుకోవాలి**
- **నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: మార్కెట్ యార్డ్ కమిటీ సెక్రటరీ నరేష్**









**నవభూమి బయ్యారం–** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ నరేష్ మరియు సిబ్బంది స్థానిక ఏజెన్సీ గ్రామాలైన లింగగిరి, కోటగడ్డ,కొత్తపేట, నామాలపాడు, కాచనపల్లి, కిష్టపురం, మొట్లగూడెం, సుద్దరేవు, కంబాలపల్లి, మిర్యాలపెంట, ఇసుక మీది తదితర గ్రామాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ పర్యటనలో కొందరూ వ్యాపారాలు లైసెన్సులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్న ఏడు లారీలను పట్టుకొని సుమారు 35 వేల రూపాయలు జరిమానా (%వీఖీ%)వసూళ్లు చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ సెక్రటరీ నరేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సిజన్ ముగించుకొని అక్టోబర్, నవంబర్ లో ప్రారంభమయ్యే మార్కెట్ సీజన్ దృష్టిలో ఉంచుకొని కొందరూ వ్యాపారులు లాభార్జనే ధ్యేయంగా ఇతర మార్కెట్ కమిటీ లైసెన్సులను ఉపయోగించుకొని మన పరిధిలో పండించే పంటల ఉత్పత్తులను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేస్తున్నారని, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ పరిధిలోని దాదాపు ఎనిమిది మండలాలు ఉన్నాయని ఈ మండలాల పరిధిలో ఎవరైతే నిబంధనలు ఉల్లంగిస్తూ లైసెన్సులు లేకుండా అక్రమంగా వ్యాపారాలు చేస్తున్నారో వారందరితో లైసెన్సులు కట్టించాలానే ముఖ్య ఉద్దేశంతో నిత్యం ఏజెన్సీ గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని వారన్నారు. దీని వల్ల మార్కెట్ యార్డ్ కమిటీ ఎంతో కొంత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కాబట్టి వ్యాపారస్తులందరూ త్వరత గతిన లైసెన్సులు తీసుకోని బాధ్యతగా తమ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి చట్ట విరుద్ధంగా వ్యాపారాలు చేస్తూ మమ్మల్ని ఎవరు పట్టుకోలేరని గుట్టుచప్పుడుగా తమ వ్యాపారాలు కొనసాగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**స్టేట్ వైడ్ ట్రేడింగ్ లైసెన్స్ వ్యాపారస్తులకు పలు సూచనలు..!!**

స్టేట్ వైడ్ లైసెన్స్ లు ఉన్న వ్యాపారస్తులు వ్యాపారం చేయాలంటే వారు ఎక్కడైతే తమ వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నారో ఆ స్థానికంగా ఉండే మార్కెట్ కమిటీ సెక్రటరీ అనుమతులు తీసుకొని వారి నిబంధనలకు లోబడి వ్యాపారస్తులు కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుందని, అలాగే స్థానికంగా ఉండే మార్కెట్ యార్డ్ కమిటీలో వారి సభ్యత నమోదు చేసుకొని దానికి సంబంధించిన లావాదేవీలను నిక్షిప్తంగా పొందుపరిచి మార్కెట్ కమిటీ సెక్రటరీకి అందజేయాలని, అంతేకాకుండా వ్యాపారులకు ఏమైనా సందేహాలు ఉన్న, సూచనలు కావాలన్నా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవచ్చుననీ వారు తెలియజేశారు.

**బయ్యారంలో లైసెన్స్ కలిగిన వ్యాపారస్తులు కేవలం ముగ్గురే ఉన్నారు...!!**

బయ్యారం మండలంలో పలు గ్రామాల్లో వ్యాపారాలు చేస్తున్న ముప్పై మందిలో కేవలం లైసెన్స్ పొందిన వ్యాపారస్తులు ముగ్గురు మాత్రమే ఉన్నారని మిగతా వాళ్ళందరూ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తున్నారని దీనివల్ల మార్కెట్ యార్డ్ ఆదాయానికి గండిపడుతుందని కాబట్టి లైసెన్స్ లేని వ్యాపారస్తులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. లేనిపక్షంలో మార్కెట్ యార్డ్ కమిటీ నిబంధన ప్రకారం వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడబోమని తెలిపారు....

# గొప్ప మనసు చాటుకున్న కంసాన్ పల్లి బిఆర్ఎస్ నాయకులు కంది యాదయ్య గౌడ్



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** కంసాన్ పల్లి గ్రామం నుండి చౌలపల్లి గేటు వరకు దాదాపు 4 కిలోమీటర్ల మేరా రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి చెట్లను, కంప చెట్లను తన యొక్క సొంత ఖర్చుతో డోజర్ సహాయంతో తొలగించి తన యొక్క ఉదారతను చాటుకోవడం జరిగింది. దీనివలన వచ్చి పోయి వాహనదారులకు ప్రయాణం సులభతరం కావడమే కాకుండా ప్రమాదాలు నివారించడం జరుగుతుంది. దీనిపై స్పందించిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు యాదయ్య గౌడ్ ని అభినందించడం జరిగింది.

# ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలి

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** ఫీజు రీ ఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎమ్మెల్యేను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ రూ.8 వేల కోట్లకు పైగా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో 13లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పిన మాట తప్పారని అయన ఎమ్మెల్యేకు విన్నపించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి వెళ్ళామని ఎమ్మెల్యే విద్యార్థి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ అధ్యక్షులు నరేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆర్డీవో ఎన్ఆర్ సరిత



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి:** షాద్ నగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) గా నూతనంగా బదిలీపై ఇక్కడికి వచ్చిన ఎన్ఆర్ సరిత స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు మర్యాదపూర్వకం గా కలుసుకున్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యేకు పూల మొక్క ను బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలు రెవిన్యూ పరంగా అందించాలని సూచించారు. పేద రైతులు ఎంతోమంది కార్యాలయానికి పనివేళల్లో వస్తూ ఉంటారని వారికి ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా ప్రభుత్వ పనులు చేసి పెట్టాలని ఈ సందర్భంగా ఎన్ఆర్ సరితకు ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఇది నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా తన వంతు కృషి చేస్తానని ఎన్నో సరిత పేర్కొన్నారు.

## కార్మికుల హక్కులను హరిస్తున్న పాలకులు

# ఘనంగా ఏఐటియుసి ఆవిర్భవ దినోత్సవం



**ఖమ్మం, నవభూమి నవంబర్ 1:** దశాబ్దాల పాటు కార్మిక లోకం పోరాడి సాధించుకున్న హక్కులను పాలకులు హరించివేస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బిజి క్లెమెంట్ ఆరోపించారు. మోడీ ప్రభుత్వం హక్కుల హనానికి పాల్పడి కార్మికులను బానిసలుగా మార్చి వేస్తుందని కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన ఆరోపించారు. ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖమ్మం రోటరీ నగర్ పర్ణశాల వద్ద ఏఐటియుసి పైలాన్ వద్ద బిజి క్లెమెంట్ ఏఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో క్లెమెంట్ మాట్లాడుతూ 105 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐటియుసి ఈ దేశంలో ప్రతి కార్మికుడు -అనుభవిస్తున్న హక్కులను సాధించి పెట్టిందన్నారు. విరామం ఎరుగని పోరాటాలతో ముందుకు సాగుతున్న ఏఐటియుసి ఎప్పుడు కార్మికుల పక్షానే నిలబడిందన్నారు. స్వాంత్రానికి పూర్వమే ఈ దేశంలో ఆవిర్భవించిన తొలి కార్మిక సంఘం ఏఐటియుసి అని బిజి క్లెమెంట్ తెలిపారు. కార్మికుల ఇబ్బందులను తెలుసుకుని చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కార్మికులు పనిచేసే ప్రతి చోట సంఘాలను పెట్టి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఏఐటియుసికి ఉందన్నారు. ప్రస్తుత పాలకులు కార్మిక వర్గ హక్కులను క్రమేపి రద్దు చేస్తూ బానిసలుగా మారుస్తూ -యాజమాన్యాలకు పాలకులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని క్లెమెంట్ తెలిపారు. అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లోను శ్రమ దోపిడీ జరుగుతుందని ఒకే పనికి ఒకే వేతనం కోసం ఏఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు. అసంఘటిత రంగంలోను అన్ స్కిల్డ్ రంగాల్లోను శ్రమ దోపిడీకి అంతే లేకుండాపోయిందన్నారు. కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసిని మరింత బలోపేతం చేయాలని క్లెమెంట్ పిలుపునిచ్చారు. కార్మికులందరూ ఏఐటియుసి పక్షాన నిలిచి హక్కుల సాధనకు, వేతనాల పెంపుకు ఏఐటియుసికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఏఐటియుసి నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, పాటి అప్పారావు, పిల్లి రమేష్. పేరబోయిన మోహన్రావు, ఎండి జాకీరుద్దీన్, పిట్టల మల్లయ్య, మల్లేష్, ఇబ్రహీం, రావుల శ్రీనివాస్, పాషా, బోడ వీరన్న, ఎస్కె పాషా, చంద్రం, కెవిఆర్ చౌదరి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# 3న ప్రభుత్వ ఉద్యోగుల వన సమారాధన

- కుల,మత, రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం
- టీజీఇ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి



**ఖమ్మం, నవభూమి నవంబర్ 1:** ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేర్చేందుకు నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని, ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ దాదాపు 20 వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 206 సంఘాలతో జేఏసీ ఏవిధంగా ఏర్పడిందో, అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్య%శీ%తో కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతోపాటుగా జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి
సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కుల,
మత,రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఉద్యోగుల కుటుంబ సంభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. వన సమరాధనకు ఉద్యోగుల కుటుంబాలకు వచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఐదు డీఏ లలో, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒక్క డీఏ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయా ఉద్యోగ సంఘాల బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 1 :** మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు.వారికి లభిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వైద్య సిబ్బందిని రాగమయి హెచ్చరించారు.

రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.రోగుల ఓపీ, వైద్యులు హాజరు రిజిస్టర్ పరిశీలించారు.టీకా కోసం వచ్చిన వారికి సరైన పద్ధతిలో టీకాలు ఇవ్వాలని సూచించారు..ఆసుపత్రిలో పరిసర ప్రాంతాలను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.